# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 09.05.2017.**

## సి.పి.టి.వి నిడివి ఆదారంగా బ్యాగ్ దొంగిలించిన వ్యక్కి గంటల్లో గుర్తింపు

ది.08.09.2017న ఇబ్రహీంపట్నం, కొండపల్లి, మసీదు సెంటర్, కాంతారావు సూపర్ మార్కెట్ సమీపంలో ఒక మహిళ రోడ్డుమీద వెళ్తున్న మహిళ చేతిలోని హ్యాండ్ బ్యాగ్‌ను బైక్‌పై వచ్చిన వ్యక్తి బలవంతంగా లాక్కుని పారపోయాడు ఈ సంఘటనపై సమాచారం అందిన వెంటనే, ఇబ్రహీంపట్నం పోలీసులు, దగ్గరలో ఉన్న సి.సి కెమేరాల నిడివి ఆధారంగా, నిందితుడ్ని గుర్తించడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే... అమరావతి, అగ్రేజ్‌పాలేంకు చెందిన భుక్యా నాగమణి ది.08.05.2017న ఇబ్రహీంపట్నం, కొండపల్లి తన చెల్లెలగారి ఇంటికి వచ్చి బంగారం కొనుక్కోవడానికి కొండపల్లి, మసీదు సెంటర్, కాంతారావు సూపర్ మార్కెట్ దగ్గరలో నడుచుకుంటూ వెళ్ళుచుండగా మద్యాహ్నం 1గంట సమయంలో బైక్‌పై సుమారు 22 సంవత్సరాల వ్యక్తి వచ్చి పిర్యాది చేతిలోని హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కుని ఉడాయించాడు, ఆ బ్యాగ్‌లో రూ.20,000 నగదు, సెల్‌పోన్ ఉన్నాయి, అంతట ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసువారు కేసు నమోదు చేసి ముద్దాయి గురించి విచారించడం జరిగింది.

ఈ కేసును ఇబ్రహీంపట్నం పోలీసు వారు అన్ని కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, పిర్యాది నడుచుకుంటూ వెళ్ళిన కొండపల్లి, మసీదు సెంటర్, కాంతారావు సూపర్ మార్కెట్ దగ్గరలో ఏర్పాటు చేసి ఉన్న సీసీ టివి దృశ్యాలను పరిశీలించి సీసీ టివి నిడివిలో బైక్‌పై దొంగిలించిన వ్యక్తిని గుర్తించి ఇబ్రహీంపట్నం పోలీసు వారు టీములు నియమించి గట్టి నిఘాను ఏర్పాటు చేసుకుని, సదరు వ్యక్తిని స్థానికుల సహకారంతో గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో హ్యాండ్ బ్యాగ్‌ను దొంగిలించిన వ్యక్తి ఇబ్రహీంపట్నం, చెందిన వ్యక్తిగా గుర్తించిడం జరిగింది.

విజయవాడ నగరంలో వివిధ రకాల దొంగతనాలు, నేరాల అరికట్టేందుకు పోలీస్ శాఖాపరంగా పలు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నేరస్థులు అధికంగా పరు రకాలుగా దొంగతనాలకు పాల్పడుతుంటారు. ఇందుకు అనేక సాంఘిక, సమాజిక కారణాలు దోహదపడుతున్నాయి. ఒకోసారి జరిగే నేరాలకు సంబంధించి మనం చేసే చిన్న చిన్న పొరపాట్లే కారణం కావచ్చు.

విజయవాడ నగం వివిధ రకాల దొంగతనాలు, నేరాలు అరికట్టేందుకు పోలీస్ శాఖాపరంగా పలు చర్యలు చేపట్టడం జరుగుతుంది. అయినప్పటికి చోరీలను అరికట్టేందుకు నగర పోలీసులు పలు చర్యలు చేపడుతున్నప్పటికీ ప్రజల సహకారం లేకుండా నేరాలను పూర్తిగా అరికట్టలేము. ప్రజా సహకారంతో పోలీసింగ్ మరింత మెరుగుపరచి ఉత్తమ పోలీస్ సేవలు అందిచవచ్చు. దొంగతనాలు, వివిధ నేరాలు నిరోధించే క్రమంలో వివిధ వాణిజ్య వ్యాపార సంస్థల యాజమాన్యాలు మరియు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా కనీస ముందస్తు జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలు పాటించి అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖకు సమకరించాలని కోరుతున్నాము. సీసీ కెమారాల వల్ల దొంగలు ఎంత తొందరగా గుర్తించగలమొ పై సంఘటన ఒక ఉదాహరణ.

-- xx --